
**ఆ అద్దె ఇంట్లో చేరిన చాలా రోజులవరకూ సారధికి ఇంటావిడ గురించేమీ తెలీదు.**

# ఓ ఇంటావిడ కధ



తెలీదు అనడంకంటె తెలుసుకోడానికి అతను ప్రయత్నించలేదనడం సబబు. దానిక్కారణం ఆసక్తి లేకపోవడమే! తన పనేదో తాను చూసుకోవడమేకానీ సారధి సాధారణంగా యితర విషయాలు కల్పించుకోడు.

ఒకరోజు అనుకోకుండా ఇంటావిడ విషయంలో జోక్యం చేసుకోవాల్సి వచ్చింది!

ఉదయం అతను ఆఫీసుకు బయలుదేర బోతుండగా ఇంటావిడ అతని దగ్గరకు వచ్చింది! వచ్చి –

"బాబూ! ఈ కవరుమీద ఈ అడ్రసు కాస్త ఇంగ్లీషులో వ్రాసిపెట్టు" అనడిగింది!

"అలాగేనండి!"

సారధి కుర్చీలో కూర్చొని కవరు అందుకున్నాడు. అడ్రసు రాస్తుంటే ఆవిడ అంది "సారధీ! మీ ఆఫీసులో కనకరాజు అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను నీకు తెలుసా?"

సారధి తలెత్తి "వున్నాడని తెలుసుగానీ – అతనితో నాకు పెద్దగా పరిచయం లేదండీ!" అన్నాడు.

"నువ్వు నా కొక్క సహాయం చెయ్యాలి బాబూ!"

"ఏమిటో చెప్పండి!" సారధి అడిగాడు.

"అతను నాకు డబ్బివ్వాలి! చాలా రోజులైంది. కాస్త గుర్తుచెయ్యి" అందావిడ అర్థింపుగా.

"అలాగేనండీ" అని అడ్రసురాసి కవరిచ్చేశాడు.

ఆవిడ లోపలికెడుతూ "అతన్ని తప్పకుండా అడుగుతావుగా! దాదాపు రెండువందలు యివ్వాలి బాబూ." అంది

"అడుగుతానండీ" అని చెప్పి సారధి ఆఫీసుకు బయలుదేరాడు.

* * *

సారధి ఆ వూరు ట్రాన్స్‌ఫరయి నెలరోజులైంది. భార్య పురిటికి పుట్టింటికెళ్ళింది. దాదాపు పదిహేను రోజులు హొటల్లోవుండి అతి కష్టంమీద ఈ అద్దెయింటిని సంపాదించుకున్నాడు. ఇల్లు చిన్నది. ముందు వరండా! మధ్యగది విశాలంగానే వుంటుంది. ఆ వెనక తడికలతో అడ్డంకట్టిన వంటగది. కొంత యిబ్బందిగానేవున్నా.... ప్రస్తుతం ఒంటరివాడు కాబట్టి సర్దుకుపోతున్నాడు.

ఇంటావిడకు భర్త లేడు. ఇద్దరు పిల్లలూ – ఆవిడా వుంటారు.

సారధి తన పరిధిలో తానుండి రోజులు ప్రశాంతంగా గడుపుతున్నాడు. అటువంటి సమయంలో ఇంటావిడ అతనికో పని పురమాయించి – తన ఇంటిగుట్టు అతనికి తెలిసేలా చేసుకుంది!

ఆ రోజు మధ్యాహ్నం లంచవర్లో సారధి కనకరాజుని కలిశాడు. తనని తాను పరిచయం చేసుకున్నాడు.

"మీతో ఒక చిన్నపనివుండి వచ్చాను" అన్నాడు సారధి మొహమాటంగా.

ఇటువంటి మధ్యవర్తిత్వం యిబ్బందికరంగానే వుంటుంది.

"చెప్పండి" అన్నాడు కనకరాజు.

"మీరు మా ఇంటావిడదగ్గర డబ్బు తీసుకున్నారటగా?" అన్నాడు సారధి.

"మీ ఇంటావిడ! ఎవరు?" ఆశ్చర్యంగా అడిగాడు కనకరాజు.

సారధి వివరంగా చెప్పాడు.

కనకరాజు మొఖంలో రంగులు మారాయి.

"ఓ ఆవిడా!" కొంచెం వ్యంగ్యం ధ్వనించింది.

"ఆ డబ్బు విషయం మీకు గుర్తుచేయమన్నారు. వీలైనంత త్వరలో యిస్తే మంచిదని చెప్పమన్నారు" అన్నాడు సారధి.

ఆ మాట వినగానే కనకరాజు తను డబ్బు యివ్వలేకపోయినందుకు పశ్చాత్తాపంతో కుమిలిపోతూ "త్వరలోనే యిస్తానని చెప్పండి" అంటాడేమోనని సారధి ఎదురుచూశాడు.

కానీ కనకరాజు యింతెత్తున ఎగిరాడు.

**– విన్నకోట సుశీలాదేవి**

ఎవిటీ ముష్టి ముప్పై రూపాయలకు కబురు చేసిందా! ఆవిడసలు మనిషేనా? నేను చచ్చినా యివ్వను దిక్కున్నచోట చెప్పుకోమనండి అన్నాడు కోపంగా

ఇంటావిడను అలా అనడం సారధికి చాలా కష్టం కలిగించింది ఆవిడ రెండువందలంటే ఇతడు ముప్పై అంటాడే! అయినా తీసుకున్న అప్పు రూపాయయినా తీర్చాల్సిందేగా! అనుకుంటూ

ఏమి టండీ అలా మాట్లాడతారు? ఆవిడ మీకు సహాయం చేసిందికదా అటువంటి వ్యక్తిని – మీకంటె వయసులో పెద్దావిడను అలా అనడం ఎం బాగాలేదు! డబ్బు తీసుకున్నప్పుడు తిరిగి యివ్వాల్సిన బాధ్యత మీకు లేదా?

అనడిగాడు సారది కొంచెం కరుకుగా

వూహు నేనివ్వను అన్నాడు ఖచ్చితంగా

సారదికి కోపంవచ్చింది చ! లోకంలో కృతజ్ఞత అనేది బొత్తిగా నశించిపోతోంది ఎప్పుడూ – ఎవ్వరికీ సహాయం చేయకూడదు అనుకున్నాడు సారది

ఇంకోసారి యిటువంటి కబుర్లు చేయవద్దని మా అత్తగారితో గట్టిగా చెప్పండి అంటూ కనకరాజు వెనుదిరిగాడు

ఆ మాటవిని సారది షాక్ తిన్నట్లయ్యాడు

ఆవిడ మీ అత్తగారా? ఆశ్చర్యంగా అడిగాడు

అవునండీ! ఆవిడ కూతురికి నేను స్వయానా మొగుడిని సరేనా?

కోపమంతా సారధిమీద వెళ్ళగ్రక్కి – కనకరాజు చకచకా వెళ్ళిపోయాడు

సారదికి ఈ వ్యవహారమంతా పెద్ద సస్పెన్స్‌గా తయారైంది సరిగా అప్పుడే మొదటిసారిగా ఇంటావిడ ప్రవర్తనని గమనించాలనే ఆలోచన కలిగింది సారదికి

ఆ సాయంత్రం సారది యింటికి రాగానే అడిగిందావిడ

కనకరాజు ఏవన్నాడు బాబూ?

కనకరాజు అన్నమాటలు చెప్పలేకపోయాడు సారధి రెండ్రోజుల్లో తప్పక యిస్తానన్నాడండీ అబద్ధం చెప్పాడు

సరేలేబాబు! డబ్బుకోసం కాదు నా బాద తెల్లారి లేస్తే వందలు ఖర్చుపెడతాం ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి! అదీ నా పద్ధతి అని వెళ్ళిపోయింది




★ ★ ★

సారదిగారూ! ఏవంటోందండీ మీ ఇంటావిడ ప్లస్ మా అత్తగారు అంటూ రెండ్రోజుల తర్వాత – ఒక మధ్యాహ్నంవేళ కనకరాజు సారది దగ్గరకు వచ్చాడు

రండి కూర్చోండి సారధి కుర్చీ జరిపాడు

ఈ ఇల్లు మీ కెలా దొరికిందండీ బాబూ? అన్నాడు కనకరాజు

ఏం? నాకీ ఇల్లు బాగానే వుందే!

ఇప్పుడు బాగానే వుంటుంది ముందుముందు దీనిలోని కష్ట నష్టాలు మీకే అనుభవంలోకి వస్తాయి ఇల్లెప్పుడు ఖాళీ చేస్తానా అనుకుంటూ బెంగెట్టుకుంటారు నవ్వాడతను

సారధి మాట్లాడలేదు

నేను డబ్బు యివ్వలేదని రోజూ నన్ను తిడుతోందా మా అత్తగారు నవ్వుతూ అడిగాడు

అబ్బే లేదండీ! ఆవిడా విషయం ఎప్పుడో మర్చిపోయింది అన్నాడు సారధి

కనకరాజు బిగ్గరగా నవ్వాడు

ఆవిడా! పదిపైసలకోసం పది రోజులు దిగులుపడే పరమ పిసినారి ఆవిడ మర్చిపోవడమా! మీ దగ్గర నటిస్తోందండీ

అబ్బే లేదండీ సారది మాట పూర్తి కాకుండానే కనకరాజు మధ్యలో నే అడ్డుకున్నాడు

సారదిగారూ! ఆవిడకు నేను అల్లుడిని పదేళ్ళయింది మా పెళ్ళయి అప్పటినుండీ ఆవిడ స్వబావం నాకు తెలుసు ఎల్లికి బిచ్చంపెట్టదు ఒక్కరోజు కూడా ఇంట్లో కూరవండిన పాపానపోలేదు రోజూ గంజినీళ్ళే! నా పెళ్ళయిన యిన్నాళ్ళల్లో మళ్ళీ ఆ యింటికి నేను వెళ్ళలేదంటే నమ్ముతారా?

సారది నమ్మలేకపోయాడు

పెళ్ళయిన పదేళ్ళల్లో – కనీసం ఒక చొక్కాగుడ్డయినా ఎరగను ఈ డబ్బయినా – నేను వూళ్ళోలేకపోతే నా కొడుక్కి జబ్బుచేయడం వలన – మా ఆవిడ గాబరాపడి – తల్లిదగ్గరకు వెళ్ళింది అప్పుడు డాక్టరుకు – మందులు కొనడానికి తల్లి దగ్గర తీసుకున్న డబ్బు

ఆ మాటవిని సారది నివ్వెరపోయాడు

మీరు చెప్పేది నిజమేనా?

అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకేం వుందండీ?

సారది యింకా నమ్మలేకపోతున్నాడు

స్వంత మనవడికి జబ్బుచేస్తే మందులకు పెట్టిన ఖర్చా? ఆవిడ అడిగేది! కేవలం అడగడం కాదు బాకీవున్నట్టు పీడిస్తోంది! లోకంలో యిటువంటి వ్యక్తులు కూడా వుంటారా?

సారధిగారూ! నా సంగతి సరే – ఆవిడ రెండో అల్లుడి పరిస్థితి మరీ దారుణం ఆ కూతురెప్పుడో తల్లిదగ్గర రెండువందలు తీసుకుందిట వడ్డీతో సహా అదిప్పుడు అయిదువందలైందిట ఇమ్మని గొడవ అని చెప్పు నవ్వడం మొదలెట్టాడు కనకరాజు

సారధి ఆశ్చర్యంతో వుక్కిరిబిక్కిరయ్యాడు

ఎమాట కామాటే చెప్పాలి కూతుళ్ళు మాత్రం చాలా మంచివాళ్ళండీ! తల్లి గుణాలు ఒక్కటీ రాలేదు ఆ మాట అంటోంటే కనకరాజు కళ్ళు మెరిశాయి

* * *

సారధి ఆ రాత్రల్లా ఇంటావిడ గురించే ఆలోచించాడు ఆవిడ స్వభావం చాలా విచిత్రంగా కనబడసాగింది!ఇంటావిడ వింతస్వబావం గురించి బార్యకు వుత్తరం రాసేవరకూ మనస్సు శాంతించలేదు

మర్నాడు ఉదయం

పెద్దగా అరుపులు వినబడితే వులిక్కిపడి నిద్రలేచాడు సారధి అంత బిగ్గరగా అరుస్తోంది ఎవరా అని కిటికినుండి తొంగిచూశాడు

ఇంటావిడ ఎవరితోనో పోట్లాడుతోంది!

ఇక నిద్రపోయే యోగం లేదని – మంచంమీద నుండి లేచి మొఖం కడుక్కోడానికి దొడ్లోకి వచ్చాడు సారది

ఇంటావిడ – పొరుగావిడ గోడకు ఇటూ – అటూ నిలబడి పోట్లాడుకుంటున్నారు! పది నిముషాల తర్వాత ఇంటావిడ దాటికి ఆగలేక – అవతలావిడ వెళ్ళిపోయింది

ఇంటావిడ విజయగర్వంతో వెనుదిరిగింది

ఏమిటమ్మా! రెండు కరేపాకు రెబ్బలు కోసందో?? లేదో అంతసేపు ఆవిడను తిట్టడమెందుకమ్మా? కూతురు విసుక్కుంది

నీ కెందుకు? నువ్వు లో పలికిపో కసరిందావిడ

ఆ గాలి తనమీద కొస్తుందా మళ్ళుతుంటేమోనని సారధి గబగబా లోపలికొచ్చేశాడు!

గంట తర్వాత ఆఫీసుకెళ్ళుతోంటే – ఆవిడ సారది దగ్గరకు వచ్చింది

కనకరాజు ఆఫీసుకొస్తున్నాడా బాబూ అనడిగింది ఆవిడ ఎందుకలా అడుగుతుందో సారదికి అర్ధమైంది కానీ ఈసారి అతడెటువంటి మద్యవర్తిత్వం చేయదల్చుకోలేదు

మాది ఒకే అఫీసయినా సెక్షన్లు వేరండీ నాకు అతనిగురించేమీ తెలీదు అన్నాడు సారది నిర్మొహమాటంగా

ఆవిడ మాట్లాడకుండా వెళ్ళిపోయింది

సారది ఆ సాయంత్రం ఆఫీసునుండి వచ్చేసరికి మళ్ళీ ఇంటావిడ ఎవరిమీదో అరుస్తోంది ఈసారి ఆ అరుపులు ఇంట్లో నుండే వస్తున్నాయి కాబట్టి ఈసారి బలిపశువులు ఇంట్లోవాళ్ళే అనుకున్నాడు సారది

తన వాటాలోకి వచ్చాడు

బట్టలు మార్చుకుని టీపెట్టుకుని త్రాగుతుండగా – ఇంటావిడ పోట్లాడేది కూతురితో అని తెలిసింది

అమ్మా! అయన క్యాంపుకెళ్ళారే! నాలుగు రోజులుండి ఆయన వచ్చాక వెడతాను అంటోంది కూతురు

వూహు కుదరదు అతను క్యాంపు కెడుతున్నప్పుడల్లా నిన్నూ ఎల్లల్ని యిక్కడకు తరిమేస్తుంటాడా? గడుసుదనం బాగానే నేర్చాడు ఇప్పటికే అయిదొందలు బాకీ అతను ఆ అమ్మాయి ఖచ్చితంగా ఆవిడ రెండో కూతురే అనుకున్నాడు సారది!

వూ! త్వరగా వెళ్ళు! మళ్ళా బస్సు దొరకదు ఆవిడ కూతురు పెట్టి తీసుకొచ్చి బయటపడేసింది

కూతురు ఏడుస్తూ పిల్లల్ని తీసుకు పోయింది!

ఆవిడ ప్రవర్తన సారదికి విపరీతమైన అసహ్యం కలిగించింది ఇంటికొచ్చిన కన్నకూతుర్ని చీకటి పడే వేళ నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టిందంటే ఆవిడసలు కన్నతల్లా? రాక్షసా? ఇటువంటివి ఎక్కడా చూడలేదు వినలేదు

సారదికి ఆ ఇంట్లో ఒక్క క్షణం వుండబుద్ధి కాలేదు ఇంటికి తాళం వేస్తుండగా కాలేజీలో చదివే ఇంటావిడ మూడో కూతురు మెట్లెక్కి లోపలకు వస్తోంది

ఆ అమ్మాయిని చూసి ఆవిడ వీదిలోనే మొదలెట్టింది ఏమే? ఆరు దాటింది ఇప్పుడా రావటం? ఇంటిడు పని నీ బాబెవడు చేస్తాడు? ఒక్కరోజు అన్నం పెట్టకుండా మడిస్తే ఆ కొవ్వు తగ్గి దరిలోకి వస్తావు!

అందరూ వింటుండగా తల్లి వీదిలోనే తనని పట్టుకొని అలా తిట్టడంతో ఆ అమ్మాయి సిగ్గు పడిపోయి తలొంచుకుని లోపలకు వెళ్ళిపోయింది

సారధి ఆ అమ్మాయిని చూసి జాలిపడుతూ రోడ్డెక్కాడు

ఇంటావిడ గురించే ఆలోచిస్తూ నడుస్తున్నాడు సారధి! ఆవిడ ప్రొద్దున లేచిన దగ్గరనుండి ఎవరితోనో పోట్లాడుతూనే వుంటుంది ఎల్లలపై ప్రేమ లేదు వాళ్ళని ఒక్కరోజు కూడా తనింట్లో వుంచుకోదు శత్రువుల్లా వాళ్ళను గెంటేస్తుంది లోకంలో ఇటువంటి ఆడవాళ్ళు కూడా వుంటారా?

ఆవిడ ప్రవర్తన తనకు చిరాకునే కాదు అసహ్యాన్ని కూడా కల్గిస్తోంది తనీ యింట్లో ఒక్క క్షణం వుండలేడు వెంటనే ఖాళీ చేసెయ్యాలి అనుకున్నాడు

సారథి నడుచుకుంటూ టిఫిన్ చెయ్యాలని హోటల్ కొచ్చాడు టిఫిన్ తిని డబ్బుకోసం జేబులో చెయ్యి పెట్టాడు నోట్లతో పాటు ఒక వుత్తరం కూడా బయటకొచ్చింది

మద్యాహ్నం పోస్టులో వచ్చిన వుత్తరం అది ఆపీసుహడావుడిలో సరిగ్గా చదవలేకపోయాడు


సారధి విప్పి చదువుకున్నాడు మళ్ళీ!

ఆ వుత్తరం సారథి స్నేహితుడు రాశాడు

సారధీ!

నాకా వూళ్ళో ఒక సంబంధం వచ్చింది అమ్మాయిని చూచుకోడానికి వస్తున్నాను ఈలోపు వాళ్ళ వివరాలు తెలుసుకో

రాఘవ



పెళ్ళివారి అడ్రసుకూడా ఇచ్చాడు అడ్రసు చదువుతున్న సారదికి ఆ ఇంటి నంబరు తనకు తెలిసిందే అన్పించింది ఆలోచిస్తుండగా హఠాత్తుగా స్ఫురించింది

అది తన ఇంటి అడ్రసే!

తన స్నేహితుడు వచ్చేది తన ఇంటావిడ దగ్గరకో అంటే పెళ్ళి కూతురు ఇంటావిడ మూడో కూతురు

మైగాడ్! ఎంత మోరం జరగబోతోంది? తను కనుక లేకపోతే తన స్నేహితుడు ఆ ఉచ్చులో బిగుసుకుపోయేవాడు

సారదికి మిగిలిన ఆ ఇద్దరు అల్లుళ్ళు గుర్తుకొచ్చారు రాఘవ కూడా ఆ లిస్టులో చేరిపోయి మరో బాదితుడయ్యేవాడు ఎలాగైనా తన స్నేహితుడిని రక్షించుకోవాలి రేపు వాడు రాగానే ఇంటావిడ చరిత్ర పూర్తిగా చెప్పి తక్షణం రైలెక్కించాలి అనుకున్నాడు సారది

★ ★ ★ ★

మర్నాడు ఆదివారం

సారది బాగా ప్రొద్దెక్కాక లేచాడు కాఫీ టిఫిన్‌లకు హోటల్‌కెళ్ళబోతుండగా ప్రక్క వాటాలో నుండి మాటలు విన్పించసాగాయి

వినకూడదనుకుంటూనే విన్నాడు సారది

ఇంటావిడ అంటోంది

వెదవా? క్యాబేజీ కూరని అలా పారేశావే కొబ్బరిచట్నీ పెరుగు పచ్చడి అన్నీ వదిలేశావ్! కనీసం పెరుగైనా వేసుకు తిను నువ్వయినా తినవే !

ఆ వంటకాల పేర్లు వింటూనే సారది నోట్లో నీళ్ళూరాయి

కనకరాజు ఆవిడ ఎంనారి ఒక్కరోజైనా కూర వండదు అంటాడు కానీ ఇన్ని వంటకాలు చేసే ఆవిడ ఎంనారి ఎలా అవుతుంది

హోటల్ బోజనంతో జిహ్వ చచ్చిన సారదికి కనీసం కళ్ళతోనైనా ఆ వంటకాలను చూడాలనే చిలిపి కోర్కె కలిగింది తడికకు ఓ మూలగా ఏర్పడ్డ చిన్న కంతలో నుండి ఆ వాటావేపు చూశాడు

ఇంటావిడ ఇద్దరు పిల్లలు కంచాల ముందు కూర్చొని తింటున్నారు వాళ్ళ కంచాల్లో వున్న పదార్థాలను చూడగానే సారదికి కళ్ళు తిరిగినంత పనయింది

ముగురు కంచాల్లోనూ ఒక్కొక్క రొట్టి గంజినీళ్ళు ప్రక్కన మరో గిన్నెలో వున్న ఆ గంజి నీళ్ళనే గరిటతో కంచాల్లో పోస్తూ వివిద వంటకాలుగా వర్ణిస్తోంది

ఆ దృశ్యం చూశాక ఆవిడమీద వున్న అసహ్యం రెట్టింపయింది సారథికి బయటి వాళ్ళ కోసం కన్నవాళ్ళను మోసం చేస్తోంది క్షమించరాని నేరం అనుకున్నాడు

ఇది చూశాక ఆ సాయంత్రం పెళ్ళి చూపుల కోసం రాబోయే రాఘవను రాత్రికి రాత్రే రైలెక్కించాలని మరోసారి గట్టి నిర్ణయం తీసుకున్నాడు

★ ★ ★ ★

మద్యాహ్నం నాలుగ్గంటలకు నిద్ర లేచాడు సారది టైము చూచుకుంటూ మరో గంటలో వస్తాడేమో రాఘవ అనుకున్నాడు

స్టవ్ వెలిగించి టీ పెట్టుకుందా మనుకుంటుండగా ఇంటావిడ వచ్చింది

బాబూ లేచావా ! ఇదిగో టీ కప్పు అందించింది సారథి అనుకోని ఈ మర్యాదకు వుక్కిరిబిక్కిరయ్యాడు ప్రొద్దున్న దృశ్యం చూశాక ఆ టీని తాగాలనిపించలేదు కానీ తిరస్కరించలేక మొహమాటంగా తీసుకున్నాడు

ఆవిడ సారథి కెదురుగా గోడకానుకుని కూర్చుంది ఆవిడలా స్థిమితంగా కూర్చోవడం చూసి చాలా పెద్ద పనిమీదే వచ్చిందనుకున్నాడు

బాబూ సారదీ! నాకు ఒక్కడే కొడుకు నీకు తెలుసుగా ఈమధ్య చదువు మీద బొత్తిగా శ్రద్ధ చూపడం లేదు నీకు వీలైనప్పుడు వాడికి నాలుగు ముక్కలు చెప్పు నాయినా అంది

ఆ కోరిక వినగానే రెండ్రోజుల క్రితం కనకరాజు అన్న మాటలు గుర్తుకొచ్చాయి

ఏమండోయ్ సారదిగారూ! ఈపాటికి మా అత్తగారు మీనుండి ఏదో ఒక వుపకారం ఆశించి వుండాలే! మనుషుల్ని ఉపయోగించుకోవటంలో ఆవిడకు ఆవిడే సాటిలెండి అన్నాడు

ఆ మాటల కర్థం సారథికి ఇప్పుడు బోధపడింది

ఏంబాబూ చెప్తావా?

---

## పాఠకులకో సవాల్! 22 టిట్ ఫర్ టాట్

### కొంచెమైనా "తడి" లేకపోతే నేనేం చెయ్యలేను

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ రిపార్టీ గుచ్చుకోవాలేగాని బాదించకూడదు రసబరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25 రు 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం

**6–6–'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!**

–సం

---

చాలా మంది వెంటనే రిపార్టీల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము

సం

### (19) అయిదేళ్ళకోసారి యిస్తావు ఒక్క "వోటు" సతాయిస్తావ్ ఎందుకు ప్రతిరోజూ! (19)

### మరికొన్ని వాగ్బాణాలు

నీకు వేశాను ఓటు అదే నేను చేసిన పొరపాటు

– ఎన్ లక్ష్మీప్రసాద్ (మద్రాసు)

ఆ రోజు ఓటేస్తే పాతిక యిస్తామని ఎదే యిచ్చారు బాబయ్యా!

– వి వేణుగోపాల్ (అనంతపల్లి)

సతాయింపు కాదు బాబూ! అది పశ్చాత్తాపం!

– డి జె నరసింహారావు (నూజివీడు)

ఒక్క వోటు అని ఎంత తేలిగ్గా తీసేసావు బ్రదర్! దానికెంత ఖర్చు పెట్టావో మర్చిపోయావా!!

– కె సన్నీ (అనకాపల్లి)

# న్యాయపథం

## మోటార్ ఏక్సిడెంట్‌లో లక్షరూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

కాకినాడలో సత్యనారాయణ 1979 ఏప్రల్ 4వ తేదీన సైకిల్ మీద వెళుతున్నప్పుడు జిల్లా కలక్టర్ ఆఫీసు జీపు గుద్దుకొని క్రింద పడిపోయాడు తలకు దెబ్బలు తగిలాయి అతని రెండు కళ్ళు పోయాయి మతిస్థిమితము లేకుండా పోయాడు అతని వయస్సు 25 సంవత్సరాలు వివాహమైనది అతని మీద భార్య ఇద్దరు ఆడపిల్లలు కుమారుడు ఆధారపడి ఉన్నారు అతనికి నష్ట పరిహారం క్రింద రు 25 000లు వైద్యమునకు ఖర్చులకు రూ 5 000లు చెల్లించవలెనని ట్రిబ్యూనల్ తీర్పు చెప్పారు ఈ తీర్పు మీద హైకోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు ఈ మోటారు ప్రమాదంలో లక్ష రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని అప్పీలు పెట్టుకున్నాడు అతను పురోహితుడు పౌరోహిత్యం వృత్తి వలన అతనికి నెలకు 500 రూపాయలు వస్తున్నదని పేర్కొన్నాడు ట్రిబ్యూనల్ అతని నెలసరి ఆర్జన 200 రూపాయలు వుంటుందని నిర్ణయించి నష్టపరిహారం క్రింద 25 000 రూపాయలు చెల్లించవలెనని తీర్పు ఇచ్చారు రెండు కళ్ళు పోయి తలకు గాయాలు తగిలి మతిస్థిమితం లేనివాడు అయ్యాడు

హైకోర్టువారు ఇంగ్లాండులోని కేసులు కూడా పరిశీలించారు ఇంగ్లాండులో రెండు కళ్ళు పోయినందుకు ముస్టార్డ్ కేసులో 65 000 పౌండ్లు ఎంగ్ కేసులో 55 000 పౌండ్లు మరియు మిల్నర్ కేసులో 50 000 పౌండ్లు నష్టపరిహారం క్రింద చెల్లించాలని తీర్పులు ఇచ్చారు మన దేశంలో గుజరాత్ హైకోర్టు రూ 75 000లు ఢిల్లీ హైకోర్టు రూ 50 000లు అలహాబాద్ హైకోర్టు రూ 55 000లు నష్టపరిహారం క్రింద చెల్లించాలని తీర్పులు ఇచ్చారు కనుక ఈ తీర్పులను గుర్తించి అతనికి రెండు కళ్ళు పోయి మతిస్థిమితం లేనివాడు అయినందుకు నాన్‌పెక్యూనియరీ నష్టపరిహారం క్రింద రూ 50 000 చెల్లించాలని హైకోర్టు వారు నిర్ణయించారు ఇక అతని నెలసరి ఆర్జన 350 రూపాయలు వుంటుందని హైకోర్టు నిర్ణయించారు అతని జీవిత కాలం సేవలు క్రింద ఎటెండెంట్ ఒకరు వుండాలి కనుక ఎటెండెంట్‌కు నెలకు నూరు రూపాయలు లెక్క కట్టా ౹ నెలకు 450 రూపాయలు నష్టం కాగా సంవత్సరానికి రూ 5 400లు అవుతుంది అతను 60 సంవత్సరాలు దాటి ఆర్జించగలడు కనుక 18 50తో గుణించగా భవిష్యత్ నష్టపరిహారం రూ 99 900లు అని హైకోర్టు లెక్కకట్టారు ఇది కాకుండా 20 నెలలు విచారణ జరగడం వలన రూ 9000లు గతించిన నష్ట పరిహారం క్రింద లెక్క కట్టారు కనుక గతించిన నష్ట పరిహారం మరియు భవిష్యత్ నష్టపరిహారం కలిపి రూ 1 08 900లు ఎక్యూనియరీ నష్టపరిహారం క్రింద చెల్లించాలని హైకోర్టు నిర్ణయించారు మొత్తం నష్ట పరిహారం రూ 1 58 900లు కాగా నష్టపరిహారం లక్ష రూపాయలు చెల్లించవలెనని అప్పీలు పెట్టుకున్నారు కనుక నష్టపరిహారం క్రింద లక్ష రూపాయలు చెల్లించ వలెనని 1987లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చారు ●

## ఓ ఇంటావిడకథ

చూదాంలెండి నాకు తీరుబడిగా వుంటే తప్పక చెబుతాను అప్పటికి తప్పించుకున్నాడు

కొద్ది క్షణాలు ఆగి అంది

రేపు మా అమ్మాయిని చూడటానికి పెళ్ళివారు వస్తున్నారు దీనిక్కూడా పెళ్ళి చేశానంటే నా బాధ్యత తీరిపోతుంది సారథీ! రేపు సాయంత్రం నువ్వు త్వరగా ఇంటికి రావాలి

చూద్దాంలెండి

నాకు నువ్వుతప్ప ఎవరున్నారు నాయనా!

అదేమిటండీ మీ అల్లుడు ఈ వూళ్ళోనే వున్నాడుగా పిలిస్తే వస్తాడుగా అన్నాడు సారథి

ఆ వస్తాడు సంబంధం చెడగొట్టడానికి వాళ్ళకి నేనంటే కోపం

మీ అల్లుడి సంగతి ఏమోగాని అతనికంటే ముందు ఈ సంబంధం చేడగొట్టేది నేనే అనుకున్నాడు సారథి

సారథీ నీకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను బాబూ

ఈవిడ ఇప్పుడిప్పుడే వదిలేట్టు లేదే మన సులో విసుక్కుంటూ చెప్పండి అన్నాడు అయిష్టంగా

సారథీ ఈ వాటాలోకి ఎంతోమంది వచ్చారు వెళ్ళారు కానీ బాబూ నువ్వంటే నాకెందుకో మంచి అభిప్రాయం ఏర్పడింది నాగురించి ఈ పాటికి అందరూ అన్ని రకాలుగా నీకు చెప్పివుంటారు వాళ్ళ మాటలవల్ల నామీద నీకు చాలా అసహ్యం కలిగి వుంటుంది కానీ సారథీ! ఎవ్వరికీ కనీసం నా కూతుళ్ళకి కూడా చెప్పుకోని కొన్ని నిజాలు నీకు చెప్పాలనుకుంటున్నాను

క్షణం ఆగి చెప్పసాగింది

మా ఆయన చనిపోయే నాటికి నాకు ముప్పయి యేళ్ళుంటాయేమో ముగురు ఆడపిల్లలు ఒక మగపిల్లాడు ఆఖరివాడికి ఏడాది వయస్సు అందరూ చిన్న పిల్లలు నేను పెద్దగా చదువుకోలేదు మావారి సంపాదనలో మిగిల్చిందేం లేదు బంధువులున్నా పీడించుకు తినేవాళ్ళే కాని ఆదుకునేవాళ్ళు లేరు సముద్రం మధ్యలో గాలివాటుకు కొట్టుకుపోతున్నట్టుంది నా పరిస్థితి ఎలాగో మనసుని కుదుట పర్చుకుని పిల్లల కోసం ధైర్యం తెచ్చుకున్నాను ఆఫీసువాళ్ళిచ్చిన డబ్బు కొంత బ్యాంకులో వేసి మిగిలినదాంతో ఈ చిన్న ఇల్లు కట్టాను ఒకప్రక్క అద్దెకిచ్చి ఆ అద్దె డబ్బుతోనూ బ్యాంకు వడ్డీతోను గుట్టుగా సంసారం నెట్టుకొచ్చాను ఎవ్వరినీ దరిచేరనీయలేదు నాదా మగదక్షత లేని సంసారం నాకున్నది ఆడపిల్లలు అందుకే ఒకప్పుడు నోట్లో నాలుక లేకుండా వుండే నేను ఆయన పోయాక నా నోటినే నా పిల్లలకు కవచంగా ఏర్పరచాను అందరికీ చదువులు చెప్పించాను ఇద్దరాడ పిల్లలకు పెళ్ళిళ్ళు చేశాను

ఆవిడ ఆగింది!

సారది కొయ్యబారినట్లు కూర్చుండిపోయాడు

సారథీ! పెళ్ళయ్యాక నా కూతుళ్ళను ఒక్కరోజు కూడా నా యింటికి ఆహ్వానించలేదు ఎందుకో తెలుసా ? ప్రేమ లేక కాదు డబ్బు లేక ఆవిడ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి!

బాబూ! అందరికీ నేను రాక్షసిలా కనబడతాను అంతే కాదు పిసనారిని దుర్మార్గురాలిని నేనిలా మారడానికి కారణం పరిస్థితులు నేనిలా కఠినంగా లేకపోతే ఈ బంధువులు సంఘం కలిసి నన్నూ నా కుటుంబాన్ని నాశనం చేసి వుందురు కానీ ఒక్క విషయంలో నేను అదృష్టవంతురాలిని నా అల్లుళ్ళిద్దరూ దేవుళ్ళు బాబూ

ఆ మాట అంటూంటే ఆవిడ కంఠంలో సంతోషం తొణికిసలాడింది

ఈ ఒక్క పిల్లకీ పెళ్ళిచేస్తే నా బాధ్యత తీరిపోతుంది మగపిల్లాడు ఎలాగో బతికేస్తాడు దీనికీ సంబంధం కుదిరితే బాగుండును అందావిడ కళ్ళొత్తుకుంటూ!

ఇంటావిడ చెప్పడం ముగించింది

సజలనయనాలతో ఆవిడ కథ వింటున్న సారది ఎలాగైనా రాఘవను ఒప్పించి ఇంటావిడ మూడో అల్లుడిని చేయాలని గట్టిగా నిర్ణయించు కున్నాడు ●